మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్

గుండుమాల్: రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్

మద్దూర్(గుండుమాల్), జూలై 27: నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ దవాఖానల లక్ష్యం అని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మాయంక్ మిట్టల్ అన్నారు. శనివారం గుండుమాల్ పీహెచ్‌సీని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి సమస్యలు, సేవల గురించి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది హాజరు, మందుల రిజిస్టర్ పరిశీలించారు.

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యత అని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన 'సఫాయి అప్నా.. బిమారీ బగావో' అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్లీన్‌సిటీస్.. హెల్త్ సిటిజన్స్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీ సీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధికారులు పరిసరాల్లోని చెత్తచెదారం, ఇతర వ్యర్థాలు సేకరించి వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ తంలో నిర్వహించిన ప్రోగ్రాంలో ఉత్తమ సేవలు అందించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంవీఎస్ ప్రిన్సిపాల్ కె.పద్మావతి, స్థానిక కౌన్సిలర్ రాణి, అధ్యాపకులు రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేనిపోని అబాండాలు వేయరాదు

- యూట్యూబ్ ఛానళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

జడ్చర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

జడ్చర్ల, జూలై 27: జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు సంబంధించి ప్రలోభాలకు గురిచేస్తున్నారని కొన్ని యూట్యూబ్ ఛానళ్ల వారు ఫోన్లలో ప్రసారాలు చేస్తున్నారని, కౌన్సిలర్లపై లేనిపోని అబాండాలు వేయరాదని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సూచించారు. శనివారం జడ్చర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలంతా ఐకమత్యంగా ఉండి చైర్మన్‌ను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆదేశాలమేరకు వారు నిర్ణయించిన వ్యక్తికే తాము మద్దతు పలి కి చైర్మన్‌ను ఎన్నుకున్నామన్నారు. కౌన్సిలర్లకు డబ్బులు ఇచ్చి చైర్మన్‌ను ఎన్నుకోవడానికి చూస్తున్నారని యూట్యూబ్ ఛానళ్లలో ప్రసారం చేయడం తగదని, ఆధారాలు లేకుండా వార్తలు రాయరాదన్నారు. అనుమతిలేని ఛానళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో చైతన్య, దేవా, నవనీత, శ్రీశైలమ్మ, సరిత, సతీస్, బీఆర్ఎస్ నాయకులు రాంమోహన్, మురళి తదితరులు ఉన్నారు.

ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్

ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్

జడ్చర్ల, జూలై 27: మున్సిపాలిటీలో శనివారం జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాపిడ్‌యాక్షన్‌ఫోర్స్ రోడ్డు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. నిమ్మబావి గడ్డ నుంచి నేతాజిచౌక్ మీదుగా ఇందిరాగాంధీ చౌక్, అంబేద్కర్‌చౌక్ నుంచి ప్రధాన రహదారిపై కావేరమ్మపేట గ్రామం వరకు సాగింది. ఎస్ఐలు చంద్రమోహన్, శివానందం, పోలీసుసిబ్బంది , ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TOLET SHOPS

★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.
NT-MBNR

PLOT FOR SALE

★ మహబూబ్‌నగర్ ఐటీ పార్క్ దగ్గరలో 1 ఎకరా అగ్రికల్చర్ East Face ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9642799800 / 9346902007.
NT-326291

డాక్యుమెంట్ పోయినది

జంగిడి కాశమ్మ భర్త కీ॥శే॥ **జంగిడి చెన్నయ్య,** వయస్సు: 58 సం॥లు, నివాసం: ఇం. నెం: 12-197, రామ్‌నగర్ కాలనీ, నాగర్‌కర్నూల్ జిల్లా, నా యొక్క గృహ ప్లాటు విక్రయ దస్తావేజు ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 3263/87, తేది: 20-07-2024 నాడు ఆర్.టి.సి. బస్సులో మహబూబ్‌నగర్ నుండి నాగర్‌కర్నూల్ వెళ్ళుతుండగా నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు మార్గమధ్యలో పడిపోయినవి, కావున ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంటు దొరికినచో క్రింది నంబరుకు సంప్రదించగలరని మనవి.
9440588416

డాక్యుమెంట్ పోయినది

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరికైన దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.
పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వైద్యసేవలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జూలై 27: జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో వైద్య సేవలను పర్యవేక్షించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీ, యూహెచ్‌సీ, సివిల్ దవాఖానల్లో అవసరమైన అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్, ట్రైనీకలెక్టర్ గరిమానరుల, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, జిల్లాదవాఖాన సూపరింటెండెంట్ రంజిత్ కుమార్, డీఈవోఅబ్దుల్‌ఘనీ పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

నారాయణపేట టౌన్, జూలై 27: మహిళల అభివృద్ధితోనే దేశం పురోగమిస్తుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శని వారం పట్టణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జిల్లా మహిళా సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. నూతన టెక్నాలజీతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వారికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సంఘాలకు నెలవారి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. మహిళా ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మహిళలు ఏ విధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రభుత్వ లక్ష్యానికి మించి పనిచేయడం ద్వారా మహిళలకు తోడ్పాటు అందించాలన్నారు. మహిళా శక్తికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో పారదర్శకంగా అమలయ్యేలా సిబ్బంది పని చేయాలన్నారు. క్యాంటీన్ల నిర్వహణపై హైదరాబాద్‌లో శిక్షణ అందజేస్తారని తెలిపారు. బ్యాంకు లింకేజీ 21శాతం ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ 50శాతం పెంచాలన్నారు. సంఘం సభ్యులు పాఠశాలల పర్యవేక్షణతో పాటు బస్సులు, పెట్రోల్ బంకల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమానరుల, డీఆర్డీవో రాజేశ్వరీ, డీపీఎంలు, ఏపీఎంలు, వివిధ మండలాల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు పూర్తి చేయాలి..

భూసేకరణ, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూ సేకరణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో భూ సేకరణ పనులపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రాజీవ్‌భీమా ఎత్తిపోతల పథకం1 కింద 82.35 ఎకరాల భూ సేకరణకు సంబంధించి డబ్బులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని, ప్రస్తుతం ఆ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందో అడిగి తెలుసుకున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు సంబంధించి పునరావాస ప్రాంతాలైన మక్తల్ మండలంలోని అనుగొండలో భూ సేకరణ పనులు, అక్కడ జరుగుతున్న ప్లాంటింగ్ పనులపై ఆరా తీశారు. సమీక్షలో నీటి పారుదల శాఖ డీఎస్ఈ బాలరాజు, పేట, మక్తల్ ఈఈలు బ్రహ్మానంద, సంజీవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని సీఎం ఢిల్లీకి తీసుకెళ్లాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

మహబూబ్‌నగర్, జూలై 27: పాలమూరు ప్రజల బతుకులు మారాలంటే తక్షణమే కేంద్రప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. మహబూబ్‌నగర్‌లో రెండోరోజు సీపీఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు కొనసాగాయి. ముగింపు సభకు ముఖ్యఅతిథులుగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ర్టానికి నిధుల కేటాయింపులో నరేంద్ర మోదీ ప్రభుత్వం, తీవ్ర అన్యాయం చేసిందన్నా రు. తన కుర్చీ కాపాడుకునేందుకు ఎన్డీఏ రాష్ర్టాలకు తప్ప, ఇండియాకూటమి అధికారంలో ఉన్న రాష్ర్టాలకు ఏ మాత్రం నిధులు కేటాయించలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ భారత రాజ్యాంగ వ్యవస్థను సమూలంగా మార్చేందుకు కుట్ర జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలనరసింహ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బాలకిషన్, వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, గద్వాలజిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మరికల్, జూలై 27: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందని టీజీ పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీజీ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేయించారు.

పాఠశాలలో పనుల అడ్డగింత

మరికల్, జూలై 27: మరికల్ మండలంలోని జీబండా తండాలో గతంలో ఉన్న మరుగుదొడ్డి నిర్మాణం పనులు చేస్తుండగా తండాకు చెందిన రైతు రామస్వామి ఆ స్థలం తనది అని పనులను అడ్డుకున్నారు. దీంతో ఈ విషయాన్ని పంచాయతీరాజ్ అధికారులకు తెలిపామని పనులు చేయిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

యువకుడు అదృశ్యం

జడ్చర్ల, జూలై 27: జడ్చర్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్(27) ఈనెల 24నుంచి అదృశ్యమైనట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి శనివారం తెలిపారు. మూడేండ్ల కిందట లావణ్యతో వివాహమైందని, రెండునెలల నుంచి జడ్చర్లలోని పాతబస్టాండ్ ప్రాంతంలో ఉంటున్నాడని తెలిపారు. ఈనెల 24న మధ్యాహ్నం మోటార్‌సైకిల్ కోసం పెట్రోలు తీసుకుని వస్తానని భార్యతో చెప్పి వెళ్లాడని, తిరిగి రాలేదన్నారు. ఫోన్ కూడా కలవడంలేదన్నారు. ఎంత వెతికినా జాడ లభించలేదని, ఈ మేరకు శనివారం వారు ఫిర్యాదు చేశారని తెలిపారు. విజయ్‌కుమార్ అన్న నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గ్రానైట్ దుకాణానికి జరిమానా

జడ్చర్ల, జూలై 27: జడ్చర్ల మున్సిపాలిటీ శివారులో మహబూబ్‌నగర్ రోడ్డులో గల హర్ష గ్రానైట్ దుకాణానికి శనివారం జీఎస్టీ అధికారులు రూ.80వేలు జరిమానా విధించినట్లు తెలిసింది. కర్ణాటక నుంచి వరంగల్‌కు వెళుతున్న గ్రానైట్ లారీ జడ్చర్లలోని గ్రానైట్ దుకాణంలో గ్రానైట్ దించుతుండగా విశ్వసనీయ సమాచారంతో జీఎస్టీ అధికారులు వెంకటయ్య, వెంకట్ రెడ్డి వచ్చి పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో జరిమానా విధించినట్లు తెలిసింది.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ

నారాయణపేట, జూలై 27: ఈనెల 14 జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ తెలిపారు. శనివారం పట్టణంలోని కోర్టులో జరిగిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కక్షిదారులు లోక్‌అదాలత్‌లో తమ కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో మొత్తం 6,500 కేసులను పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఎస్పీయోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ న్యాయమూర్తి నిర్దేశించిన లక్ష్యంలో 80 నుంచి 90శాతం కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో న్యాయమూర్తులు శ్రీనివాస్, ఉమర్,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేశ్వరి, పీపీ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- డీఎస్పీ లింగయ్య

ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

మద్దూర్ (కొత్తపల్లి), జూలై 27: గ్రామాల్లో తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ లింగయ్య చెప్పారు. శనివారం మండలంలోని దోరేపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. నేరాల నియంత్రణకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. సరైనా పత్రాలు లేని 19 బైకులు, ఒక ఆటోను సీజ్ చేశారు. గ్రామానికి చెందిన ఈడ్గి గోపాల్‌గౌడ్ బెల్ట్‌షాప్‌లో రూ.1,625 విలువ గల మద్యం సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో సీఐ దస్రు నాయక్, ఎస్సై రామ్‌లాల్, బాలవెంకట్ రమణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్ సర్వేను పరిశీలించిన కమిషనర్

జడ్చర్ల, జూలై 27: మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఫివర్ సర్వేను శనివారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్య పరిశీలించారు. 3వ వార్డులోని గౌరిశంకర్‌కాలనీ, సాయినగర్ కాలనీ, వెంకటేశ్వరకాలనీలలో వైద్యసిబ్బంది, సిబ్బంది చేస్తున్న సర్వేలో సేకరించిన వివరాలను తెలుసుకున్నారు.

బీపీహెచ్ఎస్‌లో శిక్షా సప్తాహ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బేసిక్ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షా సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈవో రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మొక్కలు నాటారు. సంరక్షణ, పర్యావరణ పరిరక్షణతో కలిగే ఉపయోగాలపై వివరించారు. కార్యక్రమంలో సీఎంవో డా.బైకని బాలు యాదవ్, ఏఎంవో శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

గణితశాస్త్ర విద్యలో ఆధునిక పోకడలు అవసరం



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వక్తలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: గణితశాస్త్ర విద్యలో ఆధునిక పోకడలు అందిపుచ్చుకోవాలని పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి సూచించారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఒకరోజు జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు జాతీయ సదస్సు బ్రోచర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్, సెక్టోరియల్ అధికారులు డా.బైకని బాలుయాదవ్, దుంకుడు శ్రీనివాస్, విశ్రాంత డీఈవో విజయ్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.శ్రీపాద గంగాధర్, గణిత శాస్త్ర విభాగాధిపతి డా.టి.విజయలక్ష్మీ, అధ్యాపకులు రాజేశ్వరీ, రవళి, కేశవర్ధన్‌గౌడ్, రాజవర్ధన్‌గౌడ్, ప్రదీప్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించాలి

నారాయణపేట, జూలై 27: మెరుగైన విద్య అందించాలని మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రషీద్ అన్నారు. శనివారం మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించి పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మొహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

ఆరుగ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

నవాబ్‌పేట, జూలై27: ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబ్రహ్మచారి విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గవీండ్ల రాజు, నాయకులు లక్ష్మీనారాయణ, యాదయ్య, రామకృష్ణ, రాజేశ్, గణేశ్‌చారి, నరేశ్ తదితరులు ఉన్నారు.

గోడకూలి మేక మృతి

ధన్వాడ, జూలై 27: మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి పడడంతో మేక మృతి చెందినట్లు అచ్చుబాబు తెలిపారు. ప్రమాదవశాత్తు గోడకూలి మేకలపై పడిందని తెలిపారు.

పీయూకు రూ.200కోట్లు కేటాయించాలి



పీయూ పీజీ కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: గత ప్రభుత్వాలు పాలమూరు వర్సిటీకి రూ.10కోట్లు కేటాయించాయని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చి కేవలం రూ.కోటి మాత్రమే ఎక్కువగా కేటాయించారని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్ మాదిగ అన్నారు. పీయూకు రూ.రెండొందల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం పీయూ ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, కమలాకర్, సుధాకర్, రాజు, వినయ్ పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాంకు నివాళి



కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభాకర్, విద్యార్థులు

జడ్చర్ల, జూలై 27: భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వర్ధంతిని శనివారం జడ్చర్లలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలమణి, శిరీష, ఉష, శ్వేత, మౌనిక, విజయ ఉన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తి కాదు.. మహోన్నత శక్తి అని జిల్లాప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. శనివారం 9వవర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్‌లోని ఆదిత్యనవోదయ కోచింగ్ సెంటర్‌లో కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవికుమార్, అనురాధ పాల్గొన్నారు.

పోస్టాఫీసులో నిలిచిన సేవలు

బాలానగర్, జూలై 27: స్థానిక తపాలా కార్యాలయంలో సేవలు నిలిచిపోయాయి. ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడడంతో ఉత్తరాల బట్వాడా చేయలేదు. ఉడిత్యాలలోని తపాలా కార్యాలయాన్ని వేరేచోటికి మార్చడంతో 15రోజులుగా కార్యాలయం పనిచేయడం లేదు. దీంతో గ్రామాల్లోని పింఛన్‌దారులు ఇబ్బందిపడుతున్నారు.

ఆటోలకు నెంబర్లతో నేరాల కట్టడి

ఆటోలకు నెంబర్ల కేటాయిస్తున్న సీఐ శ్రీనివాసులు

మహబూబ్‌నగర్, జూలై 27: ఆటోలకు నెంబర్లు ఇవ్వడం వల్ల వాటి ద్వారా జరిగే నేరాలను అదుపు చేయడంతో పాటు ప్రయాణికుల వస్తువులు మరిచిపోతే గుర్తించడానికి వీలవుతుందని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆటోలకు నెంబర్లు ఇచ్చారు. ఆటోయాజమానికి సంబంధించిన ఆధార్, డ్రైవిం గ్ లైసెన్స్, ఆర్సీపత్రాలను పరిశీలించి నెంబర్లు కేటాయించారు.

వాహనడ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, జూలై 27: పెట్రోలింగ్ వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎస్ఐ శివశంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలోని శిక్షణ కేంద్రంలో వాహనడ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మాట్లాడారు. అనంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా పెట్టాలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), జూలై 27 : బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని తిమ్మాయిపల్లితండాలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. సింగిల్‌విండో వైస్‌చైర్మన్ శెట్టినాయక్‌కు పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. రాచాలకు చెందిన లక్ష్మణ్‌గౌడ్ ఇంటికి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనవెంట సింగిల్‌విండోచైర్మన్ జితేందర్‌రెడ్డి, ఖాజాగోరి, మాజీఎంపీటీసీ రంగన్నగౌడ్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: బడ్జెట్‌లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ కూడలిలో టీపీటీఎఫ్, డీటీఎఫ్, భాగస్వామ్య సంఘాలతో కలిసి నిరసన ప్రదర్శన చేపట్టారు.కార్యక్రమంలో నవీన్, వెంకటేశ్వర్లు, రవీందర్‌గౌడ్, ప్రభాకర్ ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జూలై 27: ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని మున్సిపల్ కమిషనర్ డా.మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నీలకంఠ స్వామి దేవాలయం వద్ద భాజపా నాయకులు హరికృష్ణ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు ప్రదానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 27: చిన్న తరహా కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం బాబురావు సూచించారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని పద్మావతి కాలనీ జన శిక్షణా సంస్థాన్ కార్యాలయంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ కార్యక్రమంలో శిక్షణ పొందిన దర్జీలకు, బార్బర్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎన్.సుబ్బారెడ్డి, రీసోర్స్ పర్సన్లు, పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవాబ్‌పేట, జూలై27: పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ తాజా మాజీ సర్పంచులు శనివారం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 7నెలలు దాటినా బిల్లులు చెల్లించడం లేదని, వెంటనే చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపాల్‌గౌడ్, సత్యం పాల్గొన్నారు.

10శాతం మందికి న్యాయం చేయాలి

పాలమూరు, జూలై27: వివిధ జిల్లాల నుంచి హిందీ, తెలుగు, భాషా పండితుల, పీఈటీ అప్‌గ్రేడ్ కాని, ప్రమోషన్ పొందని ఉపాధ్యాయులు శనివారం హైదరాబాద్ డీఎస్ఈ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత భాషా పండితులు లక్ష్మణ్‌నాయక్, సురేశ్, మహేశ్ 10శాతమే మిగిలిపోయిన భాషా పండితులకు, పీఈటీలకు ప్రమోషన్ ఇచ్చి జీరో సర్వీసును తీసివేసి సర్వీస్ భద్రత కల్పించాలని కోరుతూ ప్రొ.కోదండరాంకు వినతి పత్రం అందజేశారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

నవాబ్‌పేట, జూలై27: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతం చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి భాస్కర్‌నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. కాకర్లపహాడ్‌లో చేపడుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు.

విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి

నవాబ్‌పేట, జూలై27: విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత స్థానానికి చేరుకుంటారని ఎంఈవో రాజునాయక్ పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల, దాయపంతులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, సత్యమ్మ, సుజాత, పద్మలీల, లక్ష్మయ్య, సీఆర్పీ జనార్దన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఫోన్‌లకు దూరంగా ఉండాలి

మరికల్, జూలై 27: విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి, చదువుపై శ్రద్ధ చూపాలని షీటీం సభ్యులు విద్యార్థులకు సూచించారు. నారాయణపేట షీటీం ఆధ్వర్యంలో మండలంలోని పెద్దచింతకుంటలో సెల్‌ఫోన్‌తో అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాలానగర్, జూలై 27: రాజాపూర్‌లోని శివలింగం, లావణ్య దంపతులకు మండల అధికారులు, భారాస, భాజపా నాయకులు శనివారం ఆర్థిక సాయమందించారు. శివలాంగం, లావణ్య కుమారుడు జస్వంత్ ఈనెల 16న నీటి గుంతలో పడి మృత్యువాతపడిన సంగతి తెలిసిందే.